# భగవతి

శ్రీ దివాకరుణి వెంకటేశ్వర్లు

*

ముసలివయస్సులో భార్యపోతే, యింక ఆ బుర్ర రాత్రింబవళ్ళు 'వర్క్' చేస్తూనే వుంటుంది.

సిద్ధన్నకు మొదటిభార్యా తన 50 వ సంవత్సరంలో పరమపదించింది. శాస్త్రి గాని కనపడితే, తన్నో యింటివాణ్ణిగా చేస్తే, మేలు మరవనని ప్రాధేయపడ్డాడు. శాస్త్రి 'సరే చూస్తా'నన్నాడు. "అలాగ అంటేకాదు. నీకు ప్రత్యేకంగా ఓ మూడు వందలు అప్పజెప్పేబాధ్యత నాది. కాస్త పుణ్యం కట్టుకుని, నన్ను..." అంటూంటే "ఎంతమాటండీ, సిద్ధన్నగారూ! త్వర లోనే" అంటూ వెళ్ళిపోయాడు శాస్త్రి జారిన గోచీని బిగిస్తూ.

* * *

"ఆఁ! పిచ్చిగాని, నలభై యేళ్ళంటే నడియవ్వనం."

"ఏమిటండీ, ఆయువు గట్టిగావుంటే, పిల్ల యెంత వుచ్ఛదశకయినా రాగలదు."

ఇలా 'ప్రోపగాండా' చేస్తూ, ఓ పిశిన గొట్టు పుల్లయ్యను వలలో వేసుకున్నాడు శాస్త్రి. ఈ పుల్లయ్యను వలలో వేసుకునే టప్పటికి, కొండమీదికోతి బండమీదికి వచ్చినట్టయింది.

ఇంకేముంది, తెల్లని మీసాలు నల్ల పడ్డాయ్. ముగ్గుబుట్టలాంటి తలమీద తెల్లటి సిల్కుపంచె చుట్టబడింది. 51 సంవత్సరాల వయస్సుగల సిద్ధన్నపంతులు 15 సంవత్స రాలవాడిగా తయారయి, 'భగవతి' మెళ్లో పుస్తె కట్టాడు.

"వంశం నిలిపేందుకుగాను ఓకొడుకూ రాజ్యం చేసేందుకుగాను ఓరాజూ కావాలి. అర్హతానర్హతల సంగతి తరువాత..."

శాస్త్రి యీ విషయంలో మాంచి శ్రద్ధ తీసుకున్నందుకు-తన్ను ఓఇంటివాణ్ణిగా మళ్ళీ చేసినందుకు—సిద్ధన్న శాస్త్రిని తల వనిరోజు లేదు.

* * *

"ఏఁ! తొంభై యేళ్ళునిండి, నూరో పడి వస్తుందా? నా జాతకానికేఁ? మొదటిర జాతకం" "ముచ్చటగా ఒక్కరోజన్నా ఒక్క నిమిషమన్నా, కాలు పిసికిన పాపాన పోయావ్?"

"కొంపలో నీవే రాణివి."

"తోడుకోడళ్లా, మరదులా, బావలా? అత్తమామలా? ఎవరూ లేరాయిరి. కొంపకు నీవేనాయె..." "ఇంకా, నేనెంతో యోగ్యుణ్ణి, ప్రక్కింటి రాజన్నపంతులు భార్యని నానాయిబ్బందులూ పెట్టుతున్నాట్ట! నేనే మన్నా నిన్ను రొష్టుపెట్టేనా?"

పాపం! ఇన్నిమాటలు యెన్నిసార్లు చెప్పినా, 'భగవతి' మనసులో వేతన అలానేవుంది.

సిద్ధన్నపంతులుకి దగ్గూ, ఆయాసం అధికమైపోతూంది.

బక్కవాడికి కోసం, బలవంతుడికి అహంభావం జాస్తి.

"ఏవిటే యెవడితోనే పంపుదగ్గిర మాట్లాడుతున్నావ్?" భగవతి జవాబియ్యకుండా బిందెను లోపలకు తీసుకుపోయింది.

"నాకు తిండీవద్దు దిబ్బలూవద్దు. కాస్త యిటువచ్చి ఆ మందుపోసి, కాస్తవిసురు."

భగవతి వినిపించుకోకుండా పొయ్యి రాజేసి, బియ్యం కడిగేందుకు బియ్యాన్ని గిన్నెలోపోసి నీళ్లు పోసింది.

"ఎవడితో మాటాడుతున్నావ్?"

"భగవతి బియ్యం పొయ్యిమీద పడేస్తున్నా" నంది.

"ఎవడికావాలీ? ఇప్పుడు నేతిననుగా, కాస్త విసుడు."

"బియ్యం నానిపోతున్నాయి, ఇప్పుడే వస్తా"నని భగవతి వెళ్తూంటే—,

"పరవాలేదు, నే పోయింతర్వాత కావలసినంత తినొచ్చు. కాస్త విసిరిపో. ఊ, ఊఁ!"

"తడిబట్ట, పొడిబట్ట కట్టుకువస్తారు"

"ఇప్పుడు వళ్లో కూర్చోబెట్టుకోను. కాళ్లుపిసుకు."

ఆ తడిబట్టతోనే కాలు పిసుకుతూ, విసురుతూంది. ఐదు నిమిషాలు గడిచాయ్.

"కాస్త కాలు తీయండి. రెండు కొట్టాడు."

"ఛో. నా సొమ్ముతింటూ, నా కొంపలోవుంటూ, చచ్చేనాడు గొంతులో కాసిని నీళ్లు పోస్తారంటే ఛో..."

భగవతి కళ్ళనీళ్ళు తెచ్చుకుంది. "అంత కోపమయితే యెలా?" అంటూ మళ్లా కాళ్ళు పిసుకుతూంది.

ఆ తడిబట్ట వంటిమీదనే ఆరిపోయింది. నాలుగు గంటలకి స్నానంచేసి నానిన బియ్యాన్ని ఆరబోసి గంగాళంలోంచి బియ్యం తీస్తూంది.

"ఎవడికీఆబియ్యం?నీబాబుగాడిసొమ్ము చేలో యేమీ పండిరాలేదు. ఇందాకటివి యేం చేశావ్?. మహా బయలుదేరావ్, ధర్మాత్మురాలివి! పొయ్యి వాటిని అక్కడ, నీవు ధర్మం చేయకపోతే బీదలేం చావర్లే. పొయ్యి వాటిని దాంట్లో."

భగవతి యెంతచెప్పినా భల్లూకపు పట్టు పట్టేడు సిద్ధన్న. ఆ పొద్దుకి సిద్ధన్నకు కాచినపాలలో కాసిన తాగుదామని కాసిని పాలువుంచింది.

"అర్ధశేరుగా, ఇవేనా? గిన్నెనిండా వచ్చేవిగా! నీకేంరోగం వచ్చింది!" అం

టూంటే, పాపం భగవతి, "ముందర వీటిని త్రాగండి. అవి చల్లారకుండా కుంపటిమీద వుంచేను" అని అంటే సిద్ధన్న వాటిని త్రాగి మిగతా పాలు తెప్పించి మెల్ల మెల్లగా పావు గంటలో పావుశేరు పాలూ త్రాగేశాడు!

• • •

"నేను చచ్చినంతమాత్రాన నీ పీడ పోతుందనుకుంటా వేమో, అలా ఒక్క నాటికి జరగదు..." అంటూ యింకా యేదో ఆయాసంగా వాగుతున్నాడు సిద్ధన్న పంతులు.

సిద్ధన్నకు ఆయాసం, దగ్గూ మరీ శృతి మించి రోగానపడినట్లుంది. నేడో రేపో అన్నట్లున్నాడు. ప్రాణ వేదన పడుతున్నాడు. భగవతి ప్రక్కన కూర్చుని పాలేరుచేత డాక్టరుకు కబురుపంపింది. డాక్టరు యింకా రాలేదు. భగవతికి వళ్ళంతా చెమటలు క్రమ్మినాయ్.

తళతళామెరిసే కుంకుమ రేఖమీద ఒక్కొక్క చెమటబిందువూ రాల్తూంది.

రాత్రి పదిగంటలయింది. డాక్టరు రాలేదు. పక్క టాకీలోంచి,—

"పతి జీవించిన వలదనెూ?
పాలుగారు పసికూనల కంఠమునకు
తాళిగట్టమనిరా?
రుణముదీరి పతులీభువి బాసిన
నోటికిదోసులు యీ పసివారా?"

అనేపాట వినబడుతూంది. వెన్నెల చంద్రుని పై కారుమేఘం కమ్ముకుంది. భగవతి కుంకుమ రేఖ చెరిగిపోయింది...!!

——

ఆతని భార్యకు ఎప్పుడూ ఊళ్లు తిరిగే అలవాటు ఉంది. ఒకసారి ఆమెకు జబ్బు చేస్తే భర్తతో డాక్టర్‌ని అర్జంటుగా తీసుకుని రమ్మని చెప్పింది. భర్త కొంత దూరం పరుగెత్తి వెంటనే వెనక్కువచ్చి "ఐతే నేను వచ్చేసరికి ఏ ఊళ్లో ఉంటావో చెప్పు" అన్నాడు.

• • •

తల్లితో కొడుకు:—అమ్మా! భగవంతుడు ఏ వస్తువునైనా సృష్టిస్తాడా?

తల్లి—ఓ దేనినైనా చేస్తాడు.

కొడుకు —ఐతే ఒక సైడే ఉన్న తెల్ల కాగితాన్ని చెయ్యగలడా?

పి. రాజేశ్వరి, సికందరాబాద్.

ప్రత్యేకతగల ప్రసిద్ధ మాసపత్రిక

చిత్రాంగిలో

ఆధునిక రచనలు, స్త్రీల సమస్యలు, సౌందర్య రహస్యములు, నెలనెలకు ఒక్కొక్క సినిమా తార వ్రాసిన కథలు, బహిరంగలేఖలు, గప్‌చుప్ గుసగుసలు, తిమ్మన్న విమర్శలు మొదలైనవన్నీ వెలువడుతూ వుంటాయి. గృహములోని ప్రతివ్యక్తీ ఆనందించే పత్రిక

చిత్రాంగి

విడిప్రతి 0-3-0. ఏడాదిచందా రు. 2-8-0

చిత్రాంగి, బ్రాడ్వే, మద్రాస్.